మహా పత్రిక
ANN తెలుగు

దీపావళి శుభాకాంక్షలు

దీపావళి పండుగ రోజు కావడం వలన ఆఫీసుకు సోమవారం సెలవు దినం. మంగళవారం పత్రిక వెలువడదు. పునదర్శనం బుధవారం

# వైరాలోనే నా రాజకీయ జీవితం



## 100 కోట్లతో వైరా చెరువుకు గోదావరి నీళ్లు

మూడు నియోజకవర్గలకు నీళ్లు పారించేందుకు నిధులు విడుదల చేస్తున్నాం

బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

వైరా పట్టణంతో తనకు విడదీయరాని సంబంధం ఉంది తాను ఇక్కడే పుట్టి పెరిగి రాజకీయ జీవితం ప్రారంభించానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం వైరా పట్టణంలో వివిధ పార్టీల నుంచి 500 మంది నాయ కులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. వైరా పట్టణం అనాదిగా కాంగ్రెస్ కంచుకోట, పరిసర గ్రామాల్లో వివిధ పార్టీలు ఉన్నప్పటికీ వైరా పట్టణంలో మాత్రం కాంగ్రెస్ జెండాను నిటారుగా నిలబెట్టారని ఆ పార్టీ జెండాను పేపర్ లాడించారని డిప్యూటీ సీఎం గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.


వైరా, మహా

08



## వెలుగులతో.. చీకట్లకు చెక్!

- మనస్సుద్దే అసలైన దీపావళి
- సామాజిక బాధ్యతతో వెలుగులు నింపుదాం
- పర్యావరణ హితంమే ప్రకృతికి ఇచ్చే గౌరవం



03

## విద్యపై రాజీ లేదు..

విద్య విషయంలో ఎటువంటి రాజీ లేదని, అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.



02

## స్థానిక ఎన్నికల్లో విజయకేతనం ఎగరాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత వనస్పర్థలను పక్కన పెట్టి సమన్వయంతో కదలాలన్నారు.



# విద్యపై రాజీ లేదు

## రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి





**ఖమ్మం,మహా:** విద్య విషయంలో ఎటువంటి రాజీ లేదని, అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంద న, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఆదివారం బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో డిప్యూటీ సీఎం చర్చించారు. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని తెలిపారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని డిప్యూటీ సీఎం పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని అన్నారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, మిషన్ భగీరథ ఎస్ఇ శేఖర్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయచందర్, బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి, ఎంపిడివో రమాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పాయం పరామర్శలు..



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీలో మృతి చెందిన ఇరువురు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరామర్శించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్ ప్రాంతానికి చెందిన చల్ల తిరుపతయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలిసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తిరుపతయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. తిరుపతయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా శివలింగాపురం ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొండపర్తి తిరుపతి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పాయం వెంకటేశ్వర్లు ఆయన నివాసానికి వెళ్లి తిరుపతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీరినాకి నవీన్, శివ సైదులు, రహీం పాషా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీపావళి సంతోషంగా జరుపుకోవాలి



**నేలకొండపల్లి, మహా:** దీపావళి పండుగ ప్రతీ ఇంటా సంతోషంగా జరుపుకోవాలని 108 సర్వీస్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా మేనేజర్ పి.శివకుమార్ సూచించారు. నేలకొండపల్లి లో ఆదివారం 108 వాహనం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు... .ప్రతీ ఏడాది దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో చాలా మంది ఆ జాగ్రత్తగా ఉంటున్నారని అన్నారు. దీని వలన ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. చిన్న పిల్లలు కాల్చే సమయంలో పెద్దలు తప్పకుండా దగ్గర ఉండి వారిని గమనిస్తూ ఉండాలని సూచించారు. వదులుగా ఉండే దుస్తులను ధరించాలన్నారు. బాంబులు కాల్చే సమయంలో చెప్పులు ధరించాలని సూచించారు. కళ్లజోడు, మాస్క్. పెట్టుకోవాలని అన్నారు. అదే విధంగా పండుగ సమయంలో మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. ప్రతీ ఏటా ప్రమాదాల బారిన పడువే సంఖ్య పెరుగుతుందని అన్నారు. పండుగ ను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. అత్యవసర సమయంలో 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

# రాశి సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతుల అవగాహన సదస్సు

**బోనకల్ మహా:** బోనకల్ మండలం గోవిందాపురం గ్రామంలో ఇసంపల్లి వెంకన్న రైతు పత్తిచేలో రాశి సీడ్స్ వారి ఆధ్వర్యంలో స్విఫ్ట్ పత్తి రకం పై బోనకల్ మండల పరిధి లోని సుమారు 300 మంది రైతులతో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో ముఖ్య అతిథిగా వచ్చిన కంపెనీ ఏరియా మేనేజర్ ముక్కపాటి రమణ కుమార్ మాట్లాడుతూ స్విఫ్ట్ పత్తి రకం దగ్గర కాపుతో, ఎక్కువ కాయలతో ముందుగా కాపుకు వస్తుందని తెలియచేసారు.స్విఫ్ట్ సాగు చేసిన రైతులు మాట్లాడుతూ ఈ సంవతర్సరం అధిక వర్షాలను తట్టుకుని మిగిలిన రకాల కంటే అధిక కాపుకలిగి, మొదటి తీతలోనే ఎక్కువ దిగుబడి వస్తుందని. ఈ రకం రెండవపంటకు( మొక్కజొన్న) అనుకూలం గా ఉంటుందని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో కంపెనీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# బిటిపిఎస్ సిఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి వినియోగించాలి



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు బీటీపీఎస్ సిఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి వినియోగించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాల లోటుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బిటిపిఎస్ నిర్వాసిత గ్రామాల్లో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కోట్లాది రూపాయల బీటీపీఎస్ సిఎస్ఆర్ నిధులు వస్తున్నా.. నిర్వాసిత గ్రామాల అభివృద్ధి మాత్రం అల్లుడు నోట్లో శనిలా మారిందని ఎద్దేవా చేశారు. ఒకప్పుడు పచ్చని పంటలతో కళకళలాడిన గ్రామాలు నేడు దుమ్ము, ధూళి, కాలుష్యంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారాయని పేర్కొన్నారు. బీటీపీఎస్ నుంచి రోజూ వందలాది బొగ్గు టిప్పర్లు తిరుగుతున్నా రోడ్లు గుంతల మయమై ప్రమాదాలకు వేదికవుతున్నాయన్నారు. ఇప్పటివరకు సుమారు 20 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులు చెల్లించినా వాటిని నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి వినియోగించకపోవడం దురదృష్టకరమన్నారు. సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం కొనసాగితే అన్ని పార్టీలు, ప్రజాసంఘాలను కలుపుకొని ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) నాయకులు కురసం రామకృష్ణ, ఇందారపు వెంకట్ నర్సయ్య, అలవాల సమ్మన్న, పబ్బతి అనిల్, ముషిక లక్ష్మణ్, రావులపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి



**భద్రాద్రి బ్యూరో, మహా:** ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా ఆనందోత్సవాలతో జరుపుకోవాలని పేర్కొన్నారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా హరితదీపావళి జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# వెలుగులతో.. చీకట్లకు చెక్!

## మనస్సుద్దే అసలైన దీపావళి

- సామాజిక బాధ్యతతో వెలుగులు నింపుదాం
- పర్యావరణ హితంమే ప్రకృతికి ఇచ్చే గౌరవం
- ఆర్థిక ఉత్సాహం తోచిన్న వ్యాపారాల చిరునవ్వు
- కుటుంబ బంధాలే..హృదయాల వెలుగు



**ఖమ్మం బ్యూరో, మహా:** "అంధకారమును వెలుగుచేసిన దీపమవ్వుము మనసా!"ఈ ఒక్క పాదమే దీపావళి తాత్పర్యాన్ని చక్కగా ప్రతిబింబిస్తుంది. భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగలో ఒక ఆధ్యాత్మిక బోధ, ఒక సాంఘిక సందేశం దాగి ఉంటుంది. ఆ బోధలోనే మనం మనసును, సమాజాన్ని, సంస్కృతిని పునరుద్ధరిస్తాం. వాటిల్లో దీపావళి ఒక అద్భుతమైన పండుగ .. చీకటి నుంచి వెలుగు వైపు తీసుకెళ్తుందిబీ నిరాశ నుంచి ఆశ వైపు నడిపిస్తుంది. దీపావళి అంటే కేవలం పటాకులు పేల్చడం కాదు, దీపాలు వెలిగించడం కాదు. అది మనలోని అజ్ఞాన చీకట్లను తొలగించి, జ్ఞానదీప్తిని రగిలించడం. భారతీయ తత్వంలో వెలుగు అంటే జ్ఞానం.. చీకటి అంటే అవిద్య. దీపావళి అంటే ఆ అవిద్యను దహించివేసే జ్ఞానోత్సవంలి

మనసు శుద్ధి .. అసలైన దీపావళి సందేశం. మహాకవి వేమన అన్నట్టు .."మనసు శుద్ధమైతే దీపమేదీ కావాలీ?" ఈ మాటల్లోనే దీపావళి యొక్క అంతరంగ సందేశం దాగి ఉంది. మనసులోని ద్వేషం, అసూయ, హింస, అసత్యం అనే చీకట్లు పోయినప్పుడు అప్పుడే అసలైన దీపావళి మన లోపలే వెలుగుతుంది. దీపావళి.. సత్యం చీకట్లపై విజయం సాధించిన ప్రతీక. రాముడు రాక్షసుడిని జయించి అయోధ్యకు తిరిగివచ్చిన ఆనందోత్సవం, మహిషాసురుడిపై దుర్గాదేవి విజయం, నరకాసురుని సంహారం.. ఈ మూడు కథాంశాలు ఒకే తాత్పర్యం చెబుతాయి... ధర్మం చివరికి జయిస్తుందనిలిలి

### సామాజిక బాధ్యత .. వెలుగులు పంచడం, విలువలు పంచడం

ఈ పండుగ మనకు ఒక సామాజిక బాధ్యతను గుర్తుచేస్తుంది .మన పరిసరాల్లో వెలుగు లేని గృహాలను వెలిగించమని. ఆర్థికంగా బలహీనులు, అనాథలు, వృద్ధాశ్రమాల్లో ఉన్నవారికి ఒక దీపం, ఒక చిరునవ్వు అందించడం, దీపావళి యొక్క అసలైన మహాత్మ్యం. మన సాంస్కృతిక వారసత్వం కేవలం ఆచారం కోసం కాదుబీ అది సమాజంలో సమతుల్యత సాధించడానికి, ఒకరికొకరు సహాయం చేసుకోవడానికి ప్రేరణ. దీపావళి రోజున పంచే తీపి పదార్థాలు కేవలం నోటి రుచికి కాదు, హృదయాల అనుబంధానికి ప్రతీక.

### కుటుంబ బంధాలు .. హృదయాల వెలుగు

నేటి టెక్నాలజీ కాలంలో మనుషులు దూరమ వుతున్నారు. కానీ దీపావళి రోజున ఆ దూరా లు దగ్గరవుతాయి. ఒక ఇంటిలో, ఒక గూటి లో, పంచుకున్న చిరునవ్వులు, తీపి వంటకా లు, చిన్న పిల్లల నవ్వులు.. ఇవే అసలైన వెలుగులు. ఈ వెలుగు హృదయాల వెలుగు. బంధుమిత్రులను కలవడం, దీపాలను కలిసి వెలిగించడం, కొత్త బట్టలు ధరించడం వంటి సంప్రదాయాలు కుటుంబ బంధాలను మరింత గట్టిపరుస్తాయి. దీపావళి అనేది ఒక పండుగ మాత్రమే కాదు, ఒక జీవన తాత్విక పాఠం. మన లోపల ఉన్న చీకట్లను తొలగించి, మన హృదయంలోని దీపం వెలిగించడం. అదే అసలైన దీపావళి. ముక్కోటి దేవతలు నివసించే ఈ ధరణిలో ప్రతీ మనిషి ఒక దీపం అయితే, ప్రపంచం మొత్తం వెలిగిపోతుంది. "దీపావళి వెలుగులు మన లోకాన్ని కాదు.. మన మనసులను వెలిగించాలి." అదే ఈ పండుగ యొక్క శాశ్వత సందేశం. మనం మాటల్లో, కర్మల్లో వెలుగు నింపుకుందాం, చీకట్లకు చెక్ పెడదాం!


### పర్యావరణ హితం.. ప్రకృతి పట్ల గౌరవం

అధిక పటాకులతో వాతావరణ కాలుష్యం పెరిగిపోతున్న ఈ యుగంలో, "పర్యావరణ హిత దీపావళి" కొత్త ధోరణి కావాలి. నూనె దీపాలు, తైల దీపాలు వెలిగించి, ప్రకృతి పట్ల గౌరవం చూపడం.. మన సాంప్రదాయం మనకే రక్షణగా నిలుస్తుంది. పండుగ ఆనందాన్ని పంచుకుంటూనే, మన భూమికి హాని చేయకుండా ఉండడం ప్రతి పౌరుడి బాధ్యత. అందుకే, ధ్వని కాలుష్యం తగ్గించి, ప్రకృతి సౌందర్యాన్ని పెంచే విధంగా దీపావళిని జరుపుకోవాలి.



### కవుల చూపులో దీపావళి

తెలుగు కవులు దీపావళిని కేవలం పండుగగా కాకుండా ఆత్మవెలుగు తాత్విక భావనగా చిత్రించారు. గురజాడ అప్పారావు వాక్యం ..."దీపమున వెలుగు మన లోకమునే కాదు, మన లోపల కూడా వెలిగాలి".. మనసు లోపల వెలిగే దీపమే సమాజాన్ని వెలిగిస్తుందని చెబుతుంది. అలాగే విశ్వనాథ సత్యనారాయణ రచనల్లో దీపావళి అజ్ఞానాన్నుంచి విముక్తి పొందే ఆధ్యాత్మిక మార్గంగా నిలిచింది. కవుల కాంతిలో దీపావళి, చీకటిని చీల్చుకుపోయే ఆశారేఖ. దీపావళి రోజులు చిన్న వ్యాపారస్తుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతాయి. పల్లెల్లో మట్టి దీపాలు అమ్మే మహిళలు, బజార్లలో పూలు అమ్మే రైతులు, బట్టల దుకాణాలు, స్వీట్ల దుకాణాలు... అందరూ ఈ రోజుల్లో ఉత్సాహంతో నిండిపోతారు. ప్రతీ దీపావళి వారికి ఒక కొత్త ఆర్థిక ప్రారంభం. ఈ పండుగ భారత ఆర్థిక వ్యవస్థకు సాంస్కృతిక చైతన్యం జోడించే వేదికగా మారింది. ఇదొక సామూహిక కొనుగోళ్ల ఉత్సవం, సామాజిక-ఆర్థిక బంధాన్ని బలోపేతం చేసే పర్వం.



# రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులు పూర్తి చేయాలి

## వికే కోల్ మైన్‌ను సందర్శించిన డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు

**భద్రాద్రి బ్యూరో, మహా:** రక్షణ సూత్రాలను పాటిస్తూ అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయాలని సింగరేణి డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్)కొప్పుల వెంకటేశ్వర్లు సూచించారు. కొత్తగూడెం ఏరియాలోని వికే కోల్ మైన్ ను ఆదివారం డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్)కొప్పుల వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వికే కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు అనుకున్న సమయములోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్లు, ప్రస్తుత స్థితిని సమీక్షించారు. సందర్శన అనంతరం కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి డిస్పాచ్ వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు వికే కోల్ మైన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్, మేనేజర్ రామచంద్ర మురళి, శోధ ఓబీ కాంట్రాక్ట్ మేనేజర్ కిషోర్, ఇతర సంబంధిత ఉన్నతాధికారులు అధికారులు పాల్గొన్నారు.



# దెబ్బతిన్న ఎర్రవాగు చప్టా

**జూలూరుపాడు, (మహా):** మండల పరిధిలోని మాచిన పేనిపేట, వాగోడ్డుతండా గ్రామాల మధ్య ఎర్రవాగుపై ఐదేళ్ల క్రితం నిర్మించిన చప్టా భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్నది. ఈ క్రమంలోనే శనివారం రాత్రి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను



ట్రాక్టర్ తో వాగొడ్డుతండాకు తీసుకెళ్తుండగా చప్టా ఒక్కసారిగా కుంగిపోయింది. సిమెంట్ కాంక్రీట్ ముక్కలు ముక్కలుగా బీటలు వారింది. ఇసుకలోడుతో ఉన్న ట్రాక్టర్ ట్రక్కు ప్రమాదానికి గురై కాంక్రీట్ పగుళ్లలో ఇరుక్కుపోయింది. రెండు గ్రామాల ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాక్టర్ ను బయటకు తీసేందుకు శ్రమించాల్సి వచ్చింది. చప్టా పూర్తిగా దెబ్బతినడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ కొత్తగూడెం డివిజన్ ఇంజనీర్ నాగేందర్ ఆదివారం పూర్తిగా దెబ్బతిన్న చప్టాను పరిశీలించారు. భారీ వర్షాల వరదకు కొట్టుకొచ్చి చప్టా కు అడ్డుపడ్డ పెద్ద చెట్లు, ముళ్ళపొదలను జెసిబీలతో తొలగించారు. రాకపోకలకు అంతరాయం జరగకుండా తాత్కాలిక మరమ్మతుల కోసం సత్వర చర్యలు చేపట్టారు. డీఈ వెంట ఏఈ కార్తీక్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు పలువురు ఉన్నారు.

# గిరిజన కార్మికుల నోటికాడ బువ్వ గుంజిన ప్రభుత్వం

## ముగ్గురు మంత్రులుండి జీతాలు తగ్గిస్తారా?

- మంత్రిని కలవాలన్నా అరెస్టు చేస్తారా
- గిరిజన హాస్టల్ డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి
- ఉద్రిక్తంగా గిరిజన హాస్టల్ వర్కర్స్ ఆందోళన
- ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు







**ఖమ్మం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన హాస్టల్‌ల్లో పనిచేస్తున్న డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్ల ఆవేదన రోజు రోజుకీ పెరుగుతోంది. నెల రోజులుగా కాకుండా, గత 38 రోజులుగా వీరు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మాత్రం కనీస స్పందన చూపలేదు. తమ సమస్యలను నేరుగా ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కి తెలియజేయాలనే ఉద్దేశంతో ఆదివారం ఖమ్మం నగరానికి వందలాది మంది వర్కర్లు చేరుకున్నారు. కానీ, వారి ఆరాటం పోలీసుల అడ్డంకుల్లో ముగిసింది. మంత్రిని కలిసేందుకు ఎన్ఎస్పీ క్యాంపు నుంచి క్యాంపు కార్యాలయాల వరకు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన కార్మికులను పోలీసులు మధ్యలో అడ్డుకుని, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ ఘటనతో వర్కర్ల ఆగ్రహం ఉధృతమైంది. "జీతాలు తగ్గించారంటే చర్చిస్తామన్నామే గానీ, మంత్రిని కలవాలన్నా అరెస్టులా?" అంటూ మహిళా వర్కర్లు కన్నీళ్లు పెట్టుకున్నారు. గిరిజన హాస్టల్ డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె. బ్రహ్మాచారి మాట్లాడుతూ " మంత్రులు ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన వర్కర్ల జీతాలు తగ్గించడం అన్యాయం. ఇది కేవలం వేతన సమస్య కాదు, గిరిజన వర్గాల గౌరవాన్ని దెబ్బతీసే చర్య" అన్నారు. ఉట్నూరు, ఏటూరు నాగారం ఐటీడీఏ పరిధిలో ఔట్సోర్సింగ్ వర్కర్లకు 15,600 రూపాయలు చెల్లిస్తుంటే, ఖమ్మం జిల్లాలో మాత్రం 9,200 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఇది ఏ న్యాయం? రోజుకి 16 గంటలు పనిచేసే గిరిజన కార్మికులను ఇలా అవమానించడం మానవత్వానికి విరుద్ధం. ప్రభుత్వం గిరిజన వర్గాల నోటికాడ బువ్వను గుంజేస్తోంది" అని విమర్శించారు. వర్కర్లు ఆర్థిక మంత్రిని కలవడానికి ప్రయత్నించినప్పటికీ, ఆయన క్యాంపు వరకు వెళ్లనివ్వకుండా పోలీసులు నిర్బంధించారని తెలిపారు. "మంత్రిని కలవడమే తప్పా?వారి ముందు మేము చెప్పాలనుకున్నది ఒక్క మాటే ు తగ్గించిన జీతాలు తిరిగి ఇవ్వండి. కానీ మమ్మల్ని అరెస్టు చేశారు. ఇది దౌర్జన్యం కాదా?" అని వర్కర్లు ప్రశ్నించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, గిరిజన వర్కర్ల సమస్యపై ఎవ్వరూ మాట్లాడకపోవడం ప్రజల్లో అసహనాన్ని పెంచుతోంది. "మూడు మంత్రులు ఉన్నా మాకు న్యాయం దొరక్కపోతే, ఈ ప్రభుత్వం గిరిజనుల పట్ల ఎంత నిర్లక్ష్యం చూపుతుందో అదే చెప్పడానికి సరిపోతుంది" అని వారు అన్నారు. వర్కర్లు తగ్గించిన జీతాలను వెంటనే పునరుద్ధరించాలని, డైలీ వేజ్ వర్కర్లకు టైమ్ స్కేల్ ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ వర్కర్లకు జీవో 60 ప్రకారం 15,600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. "మాకు కావలసింది ఏం అంటే, న్యాయమైన వేతనం మాత్రమే. మేము కష్టపడి పనిచేస్తాం, మా శ్రమకు తగ్గ గౌరవం ఇవ్వాలి. కానీ ప్రభుత్వం మాత్రం మాటలతో మమ్మల్ని మోసం చేస్తోంది" అని వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

# సెంట్రల్ లైటింగ్ మరమ్మతులకు రూ.25 లక్షల నిధులు

**మణుగూరు, మహా:** మణుగూరు పట్టణం సుందర రూపాన్ని సంతరించుకునేలా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలో సెంట్రల్ లైటింగ్ మరమ్మతులు, డివైడర్ల మధ్యలో కొత్త మొక్కల నాటకానికి రూ.25 లక్షల నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఆదివారం ప్రధాన రహదారిపై భోగన్ విలయ, రాయల్ పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, టీఆర్ఎస్ హయాంలో నాటిన మొక్కలు డబ్ల్యూహెచ్ఓ నిషేధిత జాబితాలో ఉండటంతో పాటు అవే ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారనున్నాయి. అందుకే వాటిని తొలగించి కొత్త మొక్కలు నాటుతున్నాం అని చెప్పారు. సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ పాడైపోవడంతో కొత్త విద్యుత్ బల్బులు, వైరింగ్, ప్యానెల్ బోర్డులు ఏర్పాటు చేశామన్నారు.పట్టణం అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పాయం వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణం మరింత అందంగా, ఆధునికంగా మారేలా అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, డిఇ శ్రీనివాసరావు, ఏఈ సత్య, మునిసిపాలిటీ మేనేజర్ మాధవి, శానిటరీ ఇన్ స్పెక్టర్ శ్యామ్, కాంగ్రెస్ నాయకులు పీరునాకి నవీన్, శివ సైదులు, కూచిపూడి బాబు, రహీం భాష, గాండ్ల సురేష్, డి.శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది అనిల్, విజయ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పాల ఉత్పత్తులతో ఆదర్శంగా నిలవాలి

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**బోనకల్ మహా:** ఇందిరా మహిళా డైయిరీ పథకం అమలు నా చిరకాల వాంఛ నెరవేరిన క్షణం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఈ పథకాన్ని రూపొందించామని, ప్రతి మహిళా సంఘ సభ్యురాలు పాల ఉత్పత్తుల ద్వారా కోటీశ్వరురాలిగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. 2013లోనే మధిర నియోజకవర్గంలోని 52,000 మహిళా సంఘాల సభ్యులకు రెండు గేదెల చొప్పున ఇవ్వాలని నిర్ణయించుకున్నా, రాష్ట్ర విభజన కారణంగా ఆ కల నెరవేరలేదని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆ కల నిజమవుతోందని పేర్కొన్నారు. ప్రతి మహిళకు రెండు గేదెలను ఇవ్వడంతో పాటు వాటి సంరక్షణ కోసం కొట్టాలు, సోలార్ సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. గేదెలకు గడ్డి, దానా సరఫరా బాధ్యతను నిరుద్యోగ యువతీ యువకులకు అప్పగించి వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి మండలాన్ని మూడు భాగాలుగా విభజించి, ప్రతి 10 గ్రామాలకు ఒక యూనిట్ ఏర్పాటు చేసి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు. భూమి లేని



మహిళలకూ గేదెలు మంజూరు చేస్తామని, భూమి ఉన్న నిరుద్యోగ యువకుల పొలాల్లో గడ్డి పండించి గేదెలకు సరఫరా చేయించేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. గేదెల ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించేందుకు డాక్టర్ల బృందాన్ని, అంబులెన్స్ సేవలను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ప్రతి గేదెకు హెల్త్ కార్డు జారీ చేస్తామని, పాల ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరుస్తామని తెలిపారు. త్వరలో బోనకల్లు మండలంలో ఇందిరా మహిళా శక్తి డైయిరీ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని, అమూల్, విజయ, హెరిటేజ్ లాంటి సంస్థల మాదిరిగా బలోపేతం చేస్తామని చెప్పారు. మహిళలు పాల ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి 1000 కోట్లు, ఐదేళ్లలో 5000 కోట్లు సంపాదించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ పథకం ద్వారా మధిర నియోజకవర్గం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని భట్టి విక్రమార్క విశ్వాసం వ్యక్తం చేశారు.

# పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తే సహించం

- కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలి
- సత్తుపల్లిని అష్టదిగ్గంధనం చేస్తాం
- మంత్రి పర్యటనలో దాడులు యాదృచ్ఛికం కాదు
- మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి పట్టణంలో బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ గుండాలు దాడి చేసిన సంఘటనలో పోలీసులు కాంగ్రెస్ వైపై ఏకపక్షంగా వ్యవహరిస్తే సహించబమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. తక్షణమే కాంగ్రెస్ గుండాలపై కేసులు నమోదు చేయకపోతే సత్తుపల్లి పట్టణాన్ని అష్టదిగ్మానం చేస్తామని హెచ్చరించారు. బీసీ బంద్ సందర్భంగా సత్తుపల్లిలో కాంగ్రెస్ గుండాలు బిజెపి నాయకులపై చేసిన దాడి సందర్భంగా ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేయాలని శాంతియుతంగా బంద్‌లో పాల్గొన్న మా భాజపా కార్యకర్తలపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం చాలా అమానుషం. ఇది ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు. పోలీసులు కాంగ్రెస్ వాళ్లకు మద్దతుగా వ్యవహరిస్తున్నారు. దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయకపోవడం అర్థం కావడం లేదు. బాధితులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఇది తగదు" అని తీవ్రంగా విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. బీసీ సంఘాల పిలుపుతో ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. దాన్ని తట్టుకోలేక కాంగ్రెస్ కార్యకర్తలు భాజపా నేతలపై దాడి చేశారు. ఇది అధికార అహంకారానికి నిదర్శనం" అని అన్నారు. ఈ సమావేశంలో భాజపా పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ.వి. రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ కుమార్, గుత్తా వెంకటేశ్వర్లు, నున్న రవికుమార్, సుదర్శన్ మిశ్రా, ఏలూరి నాగేశ్వరరావు, సాలి శివ, పాలకొల్లు శ్రీను, నరసింహారావు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టరేట్ నిర్మాణానికి 49 కోట్ల ప్రాజెక్ట్

## ప్రజలకు ఒక్కచోటే అన్ని సేవలు అందం

- చెరువుల పునరుద్ధరణకు మంత్రి ప్రత్యేక దృష్టి
- భూ ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ భూములు రక్షణ
- క్యాంప్ ఆఫీస్-కమ్-రెసిడెన్స్‌కు 2.50 కోట్లు
- రేవంత్ తో భేటీకి సిద్ధమైన మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, మహా:** ఖమ్మం జిల్లాకల్లూరులో రాష్ట్రంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టరేట్ ఏర్పాటు చేయడానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి మరింత ప్రత్యేకతను చాటుతోంది. సబ్ కలెక్టరేట్ వేదికగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల సేవలను ఒకే ప్రాంగణంలో ప్రజలకు అందించే ఉద్దేశంతో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్, సమగ్ర, సులభమైన, ఆధునిక పరిపాలన విధానానికి దోహదం చేస్తుంది. పది ఎకరాల భూభాగంలో 49 కోట్లు వ్యయంతో నిర్మించబోయే ఈ సముదాయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, విభాగాల కార్యాలయాలు, సమావేశ మందిరాలు, రికార్డు గదులు, పార్కింగ్, హరిత వాతావరణం వంటి ఆధునిక సౌకర్యాలను కలిగి, ప్రజల కోసం అందించే సేవల లోతును మరింత పెంచనుంది.



ప్రజలకు పరిపాలన చేరువ చేసేందుకు, ఆదాయ, వ్యవసాయ, పంచాయతీరాజ్, పౌర సరఫరాలు, మహిళా సంక్షేమం, విద్య తదితర శాఖల డివిజన్ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో పనిచేస్తాయి. సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల్లోని చెరువుల పునరుద్ధరణకు, ఆక్రమణ తొలగింపు, భూ పరిరక్షణకు, ప్రభుత్వ భూముల కాపాడుకోవడానికి, ప్రజల న్యాయహక్కుల కోసం చేపట్టే చర్యలకు మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి సారించారు.మోడల్ సబ్ కలెక్టరేట్ నిర్మాణం, చెరువుల అభివృద్ధి ప్రణాళికలు, భూ పరిరక్షణ చర్యలు పూర్తి స్థాయిలో అమలు అయితే, ఇది రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో కొత్త దిశను చూపే నమూనాగా నిలవనుంది. ప్రజలకు సమగ్ర సేవలను అందించే ఈ సముదాయం, భవిష్యత్తులో ఇతర జిల్లాలకు ప్రేరణగా మారి, పరిపాలనా విధానాలను సులభతరం చేసే ప్రభావాన్ని చూపనుంది. కల్లూరు మండలంలో పది ఎకరాల భూమిలో రూ.49 కోట్ల అంచనా వ్యయంతో ఈ సబ్ కలెక్టరేట్ సముదాయం నిర్మించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇందులో సబ్ కలెక్టరేట్ ప్రధాన భవనం, విభాగాల కార్యాలయాలు, సమావేశ మందిరాలు, రికార్డు గదులు, పార్కింగ్ స్థలాలు, హరిత వాతావరణం వంటి అన్ని ఆధునిక సౌకర్యాలతో నిర్మించనున్నారు. సబ్ కలెక్టర్ క్యాంప్ ఆఫీస్-కమ్-రెసిడెన్స్ నిర్మాణానికి ప్రత్యేకంగా రూ.2.50 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేశారు. ఈ ప్రాజెక్టు వివరాలను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సమర్పించారు. ఈ ప్రతిపాదన ఆమోదం కోసం త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ ప్రతిపదనలు మంత్రిగారు సమర్పించనున్నారు.

### చెరువులకు పూర్వవైభవం..

సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల్లో ఉన్న చెరువుల పునరుద్ధరణకు మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి సారించారు. ఈ చెరువులను మోడల్ చెరువులుగా తీర్చిదిద్దాలని, వాటి అభివృద్ధికి సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చెరువుల పరిరక్షణ బాధ్యతను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. సత్తుపల్లి మండలంలోని వేశ్యకాంతుల చెరువుపై సర్వే చేపట్టి, చెరువును పరిరక్షించాలని మంత్రి తుమ్మల సూచించారు. చెరువు భూములకు కబ్జాల నుంచి విముక్తి కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వేంసూరు మండలం కుంచపర్తి గ్రామంలో గ్రామ రాశి భూములపై సర్వే చేపట్టి, వాటిని కబ్జాదారుల నుండి రక్షించాలని ఆదేశించారు.

### ప్రభుత్వ భూముల రక్షణకు స్పష్టమైన ఆదేశాలు

ప్రభుత్వ, ఎన్ఎస్పీ భూములను కబ్జాల నుంచి కాపాడాలి. ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న భూములకు చట్టపరంగా విముక్తి కల్పించాలి . భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలి" అని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కల్లూరు మోడల్ సబ్ కలెక్టరేట్ నిర్మాణం, చెరువుల అభివృద్ధి ప్రణాళికలు, భూ పరిరక్షణ చర్యలపై మంత్రి తుమ్మల త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి, సమగ్ర నివేదిక సమర్పించనున్నారు. కల్లూరులో ప్రతిపాదిత మోడల్ సబ్ కలెక్టరేట్ నిర్మాణం అమల్లోకి వస్తే, ఇది రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో కొత్త దిశను సూచించే నమూనాగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు సమగ్ర సేవలందించే ఈ సముదాయం భవిష్యత్తులో ఇతర జిల్లాలకు ప్రేరణగా మారనుంది

## పంటలకు మద్దతు ధర కల్పించాలి



**కారేపల్లి, మహా :** ఆకాల వర్షాలు, చీడ పీడలను తట్టుకోని పంట రైతు చేతుకు వస్తున్న దశలో రైతు మద్దతు ధర అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం బృందాలు ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో పంటలను పరిశీలించాయి. అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక, గిట్టబారి పోవటం, పత్తికాయ నల్లబడటంను వారు పరిశీలించారు. వరి పోలాలు చీడపీడలతో తాలు అధికంగా కనిపిస్తుందని రైతులు సీపీఐ(ఎం) నేతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పోతర్ల నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బొజెడ్ల గోవిందరావు, వల్లపు లింగయ్య, కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ బిడ్డ ఉన్నతచదువుకు ఆర్థిక సాయం



**కారేపల్లి, మహా:** ఆదివాసీ బిడ్డ ఉన్నత చదువులకు ఆదివాసీ దాతలు, గోండ్వానా ఫౌండేషన్, ఆదివాసీ విద్యాసహాయకేంద్రం, ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ పరిషత్ లు ఆదివారం ఆర్థిక సాయం అందించాయి. ఇల్లందు మండలం ఒడ్డుగూడెంకు చెందిన చీమల సైదులు(సాగర్) కుమార్తె చీమల దేవకినందన్ ఐఐటీ గుజరాత్‌లో సీటు సాధించింది. ఫీజులకు ఇబ్బందులు పడుతుండటంతో విషయం తెలుసుకున్న ఆదివాసీ సంఘాలు ముందుకు వచ్చి ఆదివాసీ దాతలు, గోండ్వానా ఫౌండేషన్, ఆదివాసీ విద్యాసహాయకేంద్రం ద్వారా సేకరించిన రూ. 1,01,116/- ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ పరిషత్ (2013 పోలీస్‌శాఖ) ద్వారా రూ. 12,500/- మొత్తం 1,13,616/- లను యువతి చీమల దేవకినందన్ కు అందజేశారు. చదువులలో ప్రతిభ చూపుతున్న ఆమెను అదివాసీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నేతలు ముక్తిరాజు, కోడం వెంకటేశ్వర్లు, పొదేం రామ్మూర్తి లు భద్రాద్రి జిల్లా తుడుందెబ్బ కార్యదర్శి మోకాళ్ళ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు



**జూలూరుపాడు, మహా:** వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఆకాంక్షించారు. దీపావళి పర్వదినం సందర్భంగా వైరా నియోజకవర్గ ప్రజలకు గిరిబాబు శుభాకాంక్షలు తెలిపారు.

## బైక్‌పై వెళ్తూ గుండెపోటుతో రైతు మృతి



**ముదిగొండ అక్టోబర్ 19 మహా:** ద్విచక్ర వాహనంపై వెళుతూ మార్గమధ్యంలో గుండెపోటుతో రైతు మృతి చెందిన ఘటన మండలపరిధిలో వనం వారికిష్టాపురంలో ఆదివారం జరిగింది.వివరాలు ఇలా.. వనంవారికిష్టాపురం గ్రామానికి చెందిన నీరుకొండ మాధవరావు(70) అనే రైతు ఇంటి దగ్గర నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరి ముత్తారం గ్రామంలో ఉన్న తన చేలో పని చేస్తున్న కూలీలకు త్రాగునీరు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో బైక్ పై నుండి ఒక్కసారిగా కుప్పకూలి కింద ఉండటంతో స్థానికులు గమనించి మాధవరావుకు సిపిఆర్ (ప్రథమ చికిత్స) చేయగా ఫలితం లేకపోవడంతో మృతి చెందాడని గ్రహించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని ఇంటికి తరలించారు.రైతు వారిగా మాధవరావు గ్రామములో అందరితో కలిసిమెలిసి ఉండి ఒక్కసారిగా ఆకస్మికంగా దుర్మరణం చెందటంతో కుటుంబసభ్యులతోపాటు గ్రామములో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పాల్వంచ చెక్‌పోస్టుపై ఏసీబీ దాడులు



**భద్రాద్రి బ్యూరో, మహా:** ప్రభుత్వ శాఖల్లో ఇటీవల కాలంలో అవినీతి విపరీతంగా పెరిగిపోవడంతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇటు పోలీస్ రెవెన్యూ వ్యవసాయ ఎక్సైజ్ తదితర డిపార్ట్మెంట్లో కొందరు అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతుండడంతో ఈ దందాను తట్టుకోలేని కొందరు బాధితులు ఏకంగా ఏసీబీ అధికారులకు సమాచారం ఇస్తున్నాడంతో వారంతా రంగంలోకి దిగి అవినీతిని కట్టడి చేయడంలో నిమగ్నమయ్యారు. దీనిలో భాగంగా పలు ప్రాంతాలలో ఏసీబీ అధికారులు చెక్పోస్టులపై దాడులు చేపట్టారు. ఈ దాడులు శనివారం అర్ధరాత్రి నుండి మొదలై ఆదివారం ఉదయం వరకు కొనసాగాయి. ఇదిలా ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ జాతీయ రహదారిపై గల అంతర్రాష్ట్ర రవాణా శాఖ చెక్‌పోస్టుపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) దాడులు నిర్వహించింది. వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య బృందం ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి 12 గంటల నుంచి ఆదివారం ఉదయం వరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ˊత కొద్ది రోజులుగా ఈ చెక్‌పోస్టులో అవినీతి జరుగుతోందని, రవాణా శాఖ అధికారులు రహదారిపై వెళ్లే వాహనదారుల నుండి ఇష్టారాజ్యంగా వస్తువులు చేస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. ఆర్టీఏ చట్టం ప్రకారం సరైన ఫైన్లు వేయకుండా దొడ్డి దారిన ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారనే ఆరోపణలు ఏసీబీ దృష్టికి వచ్చాయి. ముఖ్యంగా ప్రభుత్వం చెక్‌పోస్టులను ఎత్తివేసినప్పటికీ, జిల్లాలో అదే స్థానంలో అనధికారికంగా చెక్‌పోస్టులను నిర్వహిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి. పై అధికారుల సూచన మేరకు రంగంలోకి దిగిన వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య, తమ ఇన్‌స్పెక్టర్ బృందంతో కలిసి రాత్రి 12:30 గంటలకు తనిఖీలు ప్రారంభించారు. ఈ తనిఖీల్లో సిబ్బంది వద్ద రూ. 25,100 అన్‌అకౌంటెడ్ (లెక్కల్లో చూపని) నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన సొమ్ము, తనిఖీల వివరాలపై సమగ్ర నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని డీఎస్పీ సాంబయ్య తెలిపారు. అదేవిధంగా అశ్వరావుపేట చెక్పోస్ట్ వద్ద కూడా ఏసీబీ తనిఖీలు చేపట్టింది. ప్రజల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు తమ పనులు చేయడానికి డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని డీఎస్పీ సాంబయ్య విజ్ఞప్తి చేశారు. ఈ దాడుల్లో ఏసీబీ ఇన్స్పెక్టర్లు ఎస్.రాజు, ఎల్.రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కూసుమంచి,మహా:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 నుండి 2005 వ సంవత్సరం లో 10 వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు స్థానిక పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత వారితో పాటు చదువుకొని మృతి చెందిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలవడంతో చిన్ననాటి జ్ఞాపకాలను వేసుకున్నారు. వివిధ రంగాలు, ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర రంగాల్లో స్థిరపడిన అలనాటి విద్యార్థులు ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులకు శాలువాలతో సన్మానించి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాజా పరిస్థితులను, కుటుంబ వివరాలను సభా వేదికగా పంచుకున్నారు. అనంతరం విద్యార్థులను క్లాస్ రూమ్ లో కూర్చోబెట్టి ఉపాధ్యాయులు పాఠాలు చెప్పి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు సహం పక్తి బోజనాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామానుజాచార్యులు, ఆశ, సత్తార్ బేగం, రవి, సురేందర్ రెడ్డి, నరసింహారావు, స్కూల్ అటెండర్ రమేష్, విద్యార్థులు బానోతు కృష్ణ, దామల రాజు, అర్వపల్లి నరేష్, నాగేశ్వరరావు, పడిశాల వినయ్, దామల్ల నరేష్, సతీష్, స్వామి, పిడియాల రామ్, లక్ష్మణ్ స్వరూప, సునీత, రజిని, రేణుకా, స్రవంతి, ధనలక్ష్మి, ఉమ, భవాని, అనూష, శారద, కీర్తి, ప్రత్యూష, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# కంటి రోగులకు ఉచిత మందుల పంపిణీ



**ణుగూరు, మహా:** కంటి ఆపరేషన్లు చేయించుకున్న రోగులందరికీ మణుగూరు ఏరియా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. శనివారం రాత్రి 10 గంటల సమయంలో కంటి శాస్త్ర చికిత్సలు చేయించుకుని మణుగూరుకు చేరుకున్న రోగులకు అప్పటికప్పుడే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఏరియా ఆసుపత్రి వైద్యులు ఉచితంగా మందులు అందజేశారు. నేత్రవైద్య సహాయక అధికారి జి సంజీవరావు రోగుల కళ్లను పరీక్షించి డ్రెస్సింగ్ నిర్వహించారు. కంటి శస్త్ర చికిత్సలు చేయించుకున్న 45 మంది కంటి రోగులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలానికి చెందినవారు. కంటి ఆపరేషన్ల అనంతరం పాటించవలసిన నియమాలు, జాగ్రత్తలు, మందుల వాడుక విధానం గురించి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, ఆర్ఎంఓ డాక్టర్ గౌరీ ప్రసాద్, ఆప్తమిక్ ఆఫీసర్ జి సంజీవరావు రోగులకు సూచనలు ఇచ్చారు. మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆప్తమిక్ అధికారిగా పనిచేస్తున్న గంజికుంట్ల సంజీవరావు అనేకమంది నిరుపేదల కళ్లలో వెలుగులు నింపుతున్న సేవా తపస్వి. ప్రతి కంటి శిబిరంలోనూ ఆయన తపనతో పనిచేస్తూ, కంటి రోగులకు ప్రోత్సాహం, సాయం అందిస్తున్నారు. నిరుపేదల కళ్లలో వెలుగులు నింపుతూ సామాజిక సేవా స్ఫూర్తితో రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ట్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా మూడు వేల పైచిలుకు కంటి ఆపరేషన్లు చేయించగా, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 409 మంది రోగులకు ఉచిత కంటి ఆపరేషన్లు జరిగాయి. అదే విధంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారు పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో 519 మరియు 1075 కేసులను విజయవంతంగా పూర్తి చేశారు.

# 'ఈత' సకల ఆరోగ్య ప్రదాయిని

**మహా, ఖమ్మం రూరల్:** ఖమ్మం నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఈత సంగం ఆధ్వర్యంలో ఆదివారం తెల్దారుపల్లి నుండి దానవాయిగూడెం వరకు భారీ ఈత ర్యాలీ నిర్వహించారు. 12కిలోమీటర్లు దూరం జరిగిన ఈత ర్యాలీలో 3సంవత్సరాల చిన్నారుల నుండి 70సంవత్సరాల వయసు గల వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి రోజు ఈత కొట్టడం వల్ల మంచి శరీర సౌష్టవంతో పాటు అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు అని ఈత మిత్రులు తెలిపారు. ముఖ్యంగా యువతను ఈత వైపు మళ్లించేందుకు ప్రతి సంవత్సరం ఈత ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఆదివారం తెల్దారుపల్లి నుండి ప్రారంభమై గొల్లగూడెం, ముత్తగూడెం, పల్లెగూడెం మీదుగా దానవాయిగూడెం వరకు 12కిలోమీటర్లు ఈత కొడుతూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈత సంఘం అధ్యక్షులు చాగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈత నేర్చుకోవాలని అన్నారు. 200మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ఈత కార్యక్రమంలో లెఫ్ట్ కెనాల్ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి వెంకటేశ్వరావు, సంఘం సభ్యులు గోపాలపురం వెంకటాచారి, బండి వెంకటేశ్వరావు, మండేపూడి వెంకటేశ్వరావు, అనుమోలు రామిరెడ్డి, కొమ్ము విజయ్ చందర్, బోజెడ్ల ప్రభాకర్ రావు, టేకుమట్ల హుస్సేన్, ప్రింట్ ప్రసాద్, సత్యనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.



# వైరాలోనే నా రాజకీయ జీవితం



**వైరా, మహా:** వైరా పట్టణంతో తనకు విడదీయరాని సంబంధం ఉంది తాను ఇక్కడే పుట్టి పెరిగి రాజకీయ జీవితం ప్రారంభించానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం వైరా పట్టణంలో వివిధ పార్టీల నుంచి 500 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు.



వైరా పట్టణం అనాదిగా కాంగ్రెస్ కంచుకోట, పరిసర గ్రామాల్లో వివిధ పార్టీలు ఉన్నప్పటికీ వైరా పట్టణంలో మాత్రం కాంగ్రెస్ జెండాను నిటారుగా నిలబెట్టారని ఆ పార్టీ జెండాను పేపర్ లాడించారని డిప్యూటీ సీఎం గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సామాజికంగా ఒక పరివర్తన తీసుకువచ్చేందుకు ఐదు ఆరు మంది యువకులం కలిసి వైరా కేంద్రంలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించామన్నారు. దుర్గాప్రసాద్, నాయుడు సత్యం, నూతి సత్యనారాయణ, పుల్లయ్య చౌదరిల తో కలిసి స్థానిక యువతను పోగేసి కాంగ్రెస్ జెండాను పేపర్ లాడించడం కోసం పెద్ద ఎత్తున పునాదులు నిర్మించాం అన్నారు. తాను ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా చీఫ్ విప్ గా ఉప సభాపతిగా రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా సీఎల్పీ నేతగా ఈరోజు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పనిచేయడం మీ అందరి ఆశీస్సులతోనే సాధ్యమైందని చెప్పడంలో తనకు ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య బుద్ధులు నేర్పాలని ఆలోచనతో ప్రతి తరగతి గదులను విసిట్ చేశామని చెట్లను పెంచామని స్వాతంత్ర సమరయోధుల గాథలు వృధాగా పోకూడదని ఆలోచనతో వారందరికీ సన్మానాలు చేసిన ఆనాటి కార్యక్రమాలను డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. దేశం రాష్ట్రం సౌఖ్యంగా ఉండాలంటే అన్ని వర్గాలు ప్రయోజనం పొందాలంటే కాంగ్రెస్ ద్వారానే సాధ్యం అన్నారు. ఆనాడు జలగం వెంగళరావు శీలం సిద్ధారెడ్డి వారసులుగా బుర్ర భద్రయ్య బోసు గారు కాంగ్రెస్ ను నిలబెట్టారని తెలిపారు. వైరా పట్టణం నలుమూలల పేదలకు ఇళ్లు ఉన్నాయి అంటే అది కాంగ్రెస్ పార్టీ పుణ్యమే అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఒక రాజకీయ పార్టీ అధికారంలో ఉండగా కొద్ది మంది కాంగ్రెస్ నాయకులు పార్టీని వదిలిపోతే మిగిలిన నాయకులు కాంగ్రెస్ ను వీడకుండా జెండా పట్టుకుని కొట్లాడంతో ప్రజల ఆశీర్వాదంతో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారం సాధించింది అన్నారు. 10 సంవత్సరాలు కష్టపడి నిలబడి కొట్లాడిన ప్రతి కార్యకర్త నాయకుడిని కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంటుంది పాత కొత్త నాయకులను కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తాం అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చెల్లించాల్సిన బకాయిలను గత ప్రభుత్వం చెల్లించకపోతే 25 వేల మంది విద్యార్థులకు సంబంధించిన బకాయిలను తమ ప్రభుత్వం ఒకేసారి క్లియర్ చేసింది అన్నారు.వైరా పట్టణంలో పాలిటెక్నిక్ కళాశాల, 100 పడకల ఆసుపత్రి, మూడు రోజుల క్రితం వైరా పట్టణ అభివృద్ధికి 15 కోట్లు కేటాయించాం అన్నారు. వైరా పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంజూరు చేయాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరారు వాటిని పరిశీలించి మంజూరు చేయిస్తాం అన్నారు. స్థానిక యువతకు స్కిల్స్ నేర్పించడం కోసం ఐటిఐను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ గా మార్చాం. పాలిటెక్ కళాశాల మంజూరు చేసాం అన్నారు. వైరా ప్రాజెక్టు అద్భుతమైన టూరిజం ప్రాజెక్టుగా తీర్చిదిద్దబోతున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వైరా చెరువు మొదటి దశ కుడి ఎడమ కాలువ పనులను పూర్తి చేశాం పదేళ్ల తర్వాత తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంలోని రెండవ దశ పనులకు మంజూరు చేశామన్నారు. రాజు లింక్ కెనాల్ కు 100 కోట్లు కేటాయించి వైరా చెరువులోకి గోదావరి నీళ్లు తీసుకువస్తున్నాం అన్నారు. పోయిరా సత్తుపల్లి పాలేరు నియోజకవర్గాలకు గోదావరి జిల్లాలను మళ్లించేందుకు ఆర్థిక మంత్రిగా ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాం మళ్లీ ఈ పది సంవత్సరాల తర్వాత పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నాం అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున ఖర్చు చేస్తున్నాం ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున నిర్మిస్తున్నాం ఈ కార్యక్రమం ఆశామాషిదీ కాదు అన్నారు. రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల మాదిరిగానే వైరా నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధికి నిరంతరం పనిచేస్తాం అని తెలిపారు. అందరూ ఐకమత్యంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని నిలబెట్టాలి అని తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరాలి: ఎమ్మెల్యే పాయం

**మణుగూరు,మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత వనస్పర్ధలను పక్కనపెట్టి సమన్వయంతో కదలాలన్నారు. మణుగూరు మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే ప్రజాభవన్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో పోటీ చేయబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల కోసం పట్టణ, మండలస్థాయి పార్టీ ముఖ్య నాయకులతో పాటు స్థానిక కార్యకర్తలతో ప్రచార కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్థానిక సమస్యలపై స్పందిస్తూ పరిష్కార దిశగా కృషి చేయడం ప్రతి నేత కర్తవ్యమన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేస్తున్న ప్రజాపథకాలు, చేసిన అభివృద్ధితోపాటు చేయబోయే అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ ఓటు బ్యాంకును మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమావేశంలో మండల అధ్యక్షులు పీరి నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివ సైదులు, నాయకులు కూచిపూడి



బాబు, పాతూరి వెంకన్న, కాటబోయిన నాగేశ్వరరావు, సామా శ్రీనివాస్ రెడ్డి, డీ శ్రీనివాస్, చింతల కృష్ణ, యువనాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.